- క్యాన్సర్‌కు వ్యాక్సిన్.. వచ్చే ఏడాది అందుబాటులోకి
- ముంబైలో నీటమునిగిన పడవ.. 13 మంది మృతి
- కెనడాలో శాశ్వత నివాస నిబంధనలు కఠినతరం
- హెచ్-1బీ వీసాలు ఇక మరింత సులభతరం
- హెచ్‌పీహెచ్-15తో షుగర్ కంట్రోల్

......లోపలి పేజీల్లో..



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA




## అశ్విన్ అల్విదా

అంతర్జాతీయ క్రికెట్‌కు అనూహ్య వీడ్కోలు › 14


గురువారం THURSDAY 19.12.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 174 ‖ వెల (Price) రూ.6.50 | చవితి

గురువారం, సూర్యోదయం: 6-40, సూర్యాస్తమయం: 5-46. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: చవితి ఉదయం 10-03 వరకు, తదుపరి పంచమి. నక్షత్రం: ఆశ్లేష రాత్రి 2-00 వరకు. వర్జ్యం: పగలు 2-18 నుంచి సాయంత్రం 4-01 వరకు. రాహుకాలం: పగలు 1-36 నుంచి పగలు 2-59 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-22 నుంచి ఉదయం 11-06 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-48 నుంచి పగలు 3-32 వరకు. అమృతకాలం: రాత్రి 12-19 నుంచి రాత్రి 1-59 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# మూసీ మోసం గుట్టు రట్టు

- డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్‌పై సర్కార్ దాగుడుమూతలు
- సిద్ధం కాకముందే అయినట్టు వరల్డ్ బ్యాంకుకు రిపోర్టు
- 4,100 కోట్ల రుణం కోసం సెప్టెంబర్ 19న
- మున్సిపల్ ముఖ్యకార్యదర్శి పేరిట నివేదిక
- డిసెంబర్‌లో ప్రాజెక్టు స్టార్టవుతుందని స్పష్టీకరణ
- 161 కోట్లతో డీపీఆర్ తయారీ బాధ్యతలను
- అక్టోబర్ 4న 'మెయిన్ హార్ట్'కు అప్పగిస్తూ జీవో
- డీపీఆర్ కాలేదంటూ అక్టోబర్ 17న సీఎం ప్రకటన

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): ఏడాదిగా మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై రేవంత్‌రెడ్డి సర్కారు ఆడుతున్న దాగుడుమూతలు బట్టబయలయ్యాయి. కూల్చివేతలు మొదలు డీపీఆర్.. ప్రపంచ బ్యాంకుకు రుణం కోసం నివేదిక.. అంచనా వ్యయం నుంచి కన్సల్టెంట్ టెండర్ల దాకా ప్రతి దశలో సర్కారు సాగించిన 'గుట్టు' రట్టయింది. తాజాగా శాసనమండలిలో రాష్ట్ర ప్రభుత్వమే మూసీ డీపీఆర్‌పై తప్పుడు సమాచారం ఇవ్వడంపై గళమెత్తిన › 11వ పేజీలో

| | |
|---|---|
| SEP - 19 | రూ.4,100 కోట్ల రుణం కావాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి పేరిట ప్రపంచ బ్యాంకుకు నివేదిక.. డిసెంబర్‌లోనే ప్రాజెక్టు మొదలవుతుందని స్పష్టీకరణ |
| OCT- 4 | మూసీ డీపీఆర్ కోసం మెయిన్‌హార్ట్ కన్సార్షియంకు బాధ్యతలిస్తూ సర్కార్ జీవో జారీ |
| OCT- 17 | డీపీఆర్ సిద్ధం కాలేదని సచివాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన |

ప్రాజెక్టు అంచనా వ్యయం ఇలా..

**మొదట 50 వేల కోట్లు**
1. పార్లమెంటు ఎన్నికల ప్రచారం సందర్భంగా భువనగిరిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణ చేపడుతున్నట్టు ప్రకటించారు.

**తర్వాత 71 వేల కోట్లు**
2. సీఎం చెప్పిన పక్షం రోజుల్లోనే ఓ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ 71 వేల కోట్ల అంచనా వ్యయంతో మూసీ సుందరీకరణ చేపడుతున్నట్టు చెప్పారు.

**ఏకంగా 1.5 లక్షల కోట్లు**
3. జూలై 28న గోపన్‌పల్లి ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏకంగా లక్షన్నర కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టు చేపడుతున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు.

# సర్కారుకు సభా హక్కుల నోటీసు

- అసెంబ్లీ సాక్షిగా మూసీపై పచ్చి అబద్ధాలు
- డీపీఆర్ లేదని సీఎం, మంత్రుల బుకాయింపు
- డీపీఆర్ ఉన్నదని వరల్డ్ బ్యాంకుకు రిపోర్టు
- రుణం కోసం ప్రపంచ బ్యాంకు ముందు
- మోకరిల్లుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం
- ఆధారాలు చూపెట్టినా తప్పులు చెప్పన్సరు
- చిత్తశుద్ధి ఉంటే శ్వేతపత్రం విడుదల చేయాలి
- ఎమ్మెల్సీ కవిత డిమాండ్ › 11

# సీలింగ్ భూమి.. సమర్పయామి

గోడ దూకిన అరికెపూడికి రేవంత్ రిటర్న్ గిఫ్ట్



## 1000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి ధారాదత్తం

- గాంధీ భార్య శ్యామలాదేవి, కూతురు నందిత, సోదరుల పేరు మీదకు పట్టా మార్పిడి
- ఎన్నికలకు ముందే గాంధీ కబ్జా బాగోతాన్ని పసిగట్టి రిజిస్ట్రేషన్లు రద్దు చేసిన కేసీఆర్ సర్కార్
- అధికారికంగా 12 ఎకరాలు, కబ్జా కింద మరో 30 ఎకరాలు గాంధీకి అప్పగించిన రేవంత్ సర్కార్
- భూమిని నాలాగా మార్పిడి చేసి రియల్‌ఎస్టేట్ వ్యాపారానికి సిద్ధం చేస్తున్న గాంధీ హైట్స్ కంపెనీ
- రికార్డులు అందుబాటులో లేవు: తహసీల్దార్



ఎమ్మెల్యే గాంధీ చిన్న కూతురు నందితాగాంధీ పేరుతో ఉన్న రెవెన్యూ రికార్డు



గాజుల రామారంలోని సర్వే నంబర్ 307లోని ప్రభుత్వ భూమి

హైదరాబాద్, డిసెంబర్18 (నమస్తే తెలంగాణ): సీలింగ్ భూమిని ఆ ఎమ్మెల్యే కూల్‌గా మడత పెట్టేశారు. వందేండ్ల నుంచి రెవెన్యూ రికార్డుల్లో 'ఖరీజ్‌ఖాతా'గా కొనసాగుతూ వస్తున్న భూమి.. ఏ మాయ చేశారో.. ఏమో.. రాత్రికి రాత్రే పట్టా భూమిగా మారింది! రూ.360 కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వభూమి ఎమ్మెల్యే భార్య, బిడ్డల పేరిట రికార్డులకెక్కింది. అత్యంత విలువైన ఈ భూమిని కేసీఆర్ అధికారంలో ఉన్నంత కాలం విలువైన ప్రజాప్రయోజన ఆస్తిగా గుర్తించి, కాపాడుకుంటూ వచ్చారు. పట్టణీకరణతో దీనిచుట్టూ వందలాది కాలనీలు వెలిశాయి కానీ, ఈ భూమి చెక్కు చెదరలేదు. ప్రస్తుతం అక్కడ చదరపు గజం రూ.80వేల నుంచి రూ.90వేల వరకు పలుకుతున్నది. ఇటువంటి భూమిని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చెరబట్టారు. గోడ దూకి కాంగ్రెస్‌లో కలిసిన ఆయనకు స్వయంగా ముఖ్య నేతే పనిగట్టుకొని ఎమ్మెల్యేకు అనుగుణంగా రెవెన్యూ రికార్డులు కదిపినట్టు › 8వ పేజీలో

**గాజుల రామారంలో చేతులు మారిన 12 ఎకరాల ప్రభుత్వ భూమి**



ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆటోలో అసెంబ్లీకి వెళ్తున్న కేటీఆర్, గంగుల కమలాకర్, లక్ష్మారెడ్డి తదితరులు

# ఫార్ములా-ఈపై చర్చిద్దాం


నేను సిద్ధం.. మీరు సిద్ధమా?

ముఖ్యమంత్రికి కేటీఆర్ లేఖ

- ఈ-రేస్‌వల్ల రాష్ట్రానికి 700 కోట్ల లబ్ధి
- మీడియాకు సీఎంవో లీకులు ఇచ్చుడు కాదు
- నాలుగు గోడల మధ్య చర్చ కన్నా.. నాలుగు కోట్ల మంది ప్రజల మధ్య చర్చ జరగాలి
- ఏదో జరిగిందనే అపోహలు సృష్టించే ప్రయత్నం సరికాదు: కేటీఆర్ › 10

# అంబేద్కర్ అనడం ఫ్యాషనైపోయింది!

- ఇన్నిసార్లు దేవుడిని స్మరిస్తే స్వర్గానికైనా వెళ్లొచ్చు
- రాజ్యసభలో హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలు
- దేశవ్యాప్తంగా దుమారం.. విరుచుకుపడ్డ విపక్షం
- క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలన్న కాంగ్రెస్
- హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చిన టీఎంసీ
- బీజేపీ కార్యాలయం ముందు కేజ్రీవాల్ ధర్నా
- దిద్దుబాటు చర్యలకు దిగిన ప్రధాని మోదీ › 7
- అంబేద్కర్‌ను గౌరవిస్తున్నది తామేనని వెల్లడి
- తన వ్యాఖ్యలను వక్రీకరించారన్న అమిత్ షా



అభీ ఏక్ ఫ్యాషన్ హో గయా హై- అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్. ఇత్నా నామ్ అగర్ భగవాన్ కా లేతేతో సాత్ జనమ్ తక్ స్వర్గ్ మిల్ జాతా (అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్‌గా మారింది. దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చు)

- రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా

## ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల వినూత్న నిరసన.. తొమ్మిదో రోజుకు చేరిన సమ్మె



ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి తొమ్మిదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఉద్యోగులు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట బతుకమ్మలతో నిరసన తెలిపారు. మహబూబ్‌నగర్‌లో ధర్నా చౌక్‌లో మహిళా ఉద్యోగులు మోకాళ్లపై నిలబడటంతోపాటు వంటావార్పు నిర్వహించారు. జనగామ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్షా శిబిరం వద్ద టీ స్టాల్ ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. -నమస్తే తెలంగాణ న్యూస్‌నెట్‌వర్క్

## గుండెపోటుతో ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగిని మృతి

- పదిరోజులుగా సమ్మె చేస్తుండటంతో ఒత్తిడికి గురై 5రోజుల క్రితం గుండెపోటు
- హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి › 12

# రెవెన్యూ రివర్స్

## గ్రామాల్లో మళ్లీ వీఆర్వోల వ్యవస్థ

- కిందిస్థాయి అధికారులకు విచక్షణాధికారాలు
- 2014కు ముందున్న నిషేధిత జాబితా అమలు
- మళ్లీ ప్రత్యక్షం కానున్న అనుభవదారు కాలమ్
- ఇప్పుడు మళ్లీ కౌలుదారులకు 'భూ హక్కులు'
- ఇక భూమిని అమ్మాలంటే సర్వే చేయాల్సిందే
- ఫౌతీ భూముల బదిలీలో ఆర్డీవోకు అధికారం
- ట్రిబ్యునల్ ఏర్పాటుపై ఎటూతేల్చని ప్రభుత్వం



హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): భూ భారతి చట్టంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థను తిరోగమన దిశగా నడపాలని కంకణం కట్టుకున్నది. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను కేసీఆర్‌పై అక్కసుతో రద్దు చేసి, ప్రజలపై మళ్లీ గుదిబండను మోపేందుకు సిద్ధమైంది. గ్రామాల్లో మళ్లీ వీఆర్వోల వ్యవస్థను తీసుకురానున్నది. వాస్తవానికి గతంలో వీఆర్వో వ్యవస్థపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో భూ రికార్డులను డిజిటలైజ్ చేసిన కేసీఆర్ ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ అధికారులతో పనిలేదని భావించింది. అందుకే వీఆర్వో వ్యవస్థను రద్దు చేసింది. దీనిపై ప్రజల్లో హర్షం వ్యక్తమైంది. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ వీఆర్వో వ్యవస్థను తెరపైకి తెచ్చింది. గ్రామానికో రెవెన్యూ అధికారిని నియమించి, వారికి మళ్లీ రికార్డుల నిర్వహణ అధికారాలు కట్టబెట్టనున్నట్టు మంత్రి పొంగులేటి › 11వ పేజీలో



పట్నం నరేందర్‌రెడ్డికి, లగచర్ల రైతులకు బెయిల్ మంజూరుపై నారాయణపేట జిల్లా మద్దూరులో పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు

# లగచర్ల రైతులకు బెయిల్

- ఫలించిన బీఆర్‌ఎస్ న్యాయ పోరాటం
- పట్నం నరేందర్‌రెడ్డి, 25 మంది రైతులకు ఊరట
- బాధిత కుటుంబాలు, బీఆర్‌ఎస్ శ్రేణుల హర్షం
- కొడంగల్ నియోజకవర్గంలో భారీగా సంబురాలు
- సర్కారుకు చెంపదెబ్బ లాంటిదన్న నేతలు › 9

# ఆయిల్‌పామ్ సాగు అట్టర్‌ఫ్లాప్!

## ఆచరణకు నోచుకోని ప్రభుత్వ ప్రణాళికలు.. లక్ష్యంలో 25శాతం కూడా పూర్తికాని వైనం

## రైతులను మళ్లించడంలో కంపెనీలు విఫలం.. ఆశించిన ఫలితాలు రాబట్టని ఆయిల్ ఫెడ్

హైదరాబాద్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): తెలంగాణ వ్యవసాయరంగ ముఖచిత్రాన్ని బీఆర్‌ఎస్ సర్కారు మార్చింది. సరికొత్త వాణిజ్య పంటలవైపు రైతులను మళ్లించి లాభాల బాట పట్టించింది. ఇందులో భాగంగా ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో రైతులు ఆయిల్‌పామ్ సాగు చేసేలా ప్రోత్సహించింది. సాగు నుంచి మార్కెట్ పరిస్థితుల వరకు రైతులకు దిశానిర్దేశం చేయడం వల్ల సత్ఫలితాలు సాధించింది. కానీ కాంగ్రెస్ పాలనలో అన్ని పంటల్లానే ఆయిల్‌పామ్ కూడా అట్టర్‌ఫ్లాపయింది.

### ప్రణాళికలు ఘనం.. ఫలితాలు స్వల్పం

రైతులను ఆయిల్‌పామ్ సాగువైపు మళ్లించడంలో ప్రైవేటు కంపెనీలు విఫలమవుతున్నాయి. ప్రభుత్వరంగ సంస్థ ఆయిల్‌ఫెడ్, ప్రైవేటు కంపెనీలు లక్ష్యానికి అనుగుణంగా పని చేయడం లేదని, తాజా గణాంకాలే స్పష్టంచేస్తున్నాయి. ఈ ఏడాది లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్‌ను సాగు చేస్తామని ఆయిల్‌ఫెడ్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటివరకు 26వేల ఎకరాల్లోనే సాగు పూర్తయింది. ఈ సీజన్‌లో 4 నెలలే మిగిలి ఉంది. మరో 10-15శాతం మాత్రమే పెరిగే అవకాశం ఉంది. కాబట్టి లక్ష ఎకరాల్లో సాగు లక్ష్యాన్ని అందుకోవడం అసాధ్యమని వ్యవసాయ నిపుణులు తేల్చి చెబుతున్నారు.



### కంపెనీలు ఫెయిలైతే.. కర్షకులపై నిందలా?

ఆయిల్‌పామ్ సాగులో ప్రైవేటు కంపెనీలు విఫలమయ్యాయి. 15 కంపెనీల్లో 3 మాత్రమే లక్ష్యంలో 30శాతం సాధించాయి. వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ కంపెనీ 36శాతం, పతంజలి(రుచి సోయా) 33శాతం, ఆయిల్‌ఫెడ్ 31శాతం మాత్రమే సత్ఫలితాలు పొందాయి. ఆయిల్‌పామ్ సాగులో కంపెనీలకు ఆయిల్‌ఫెడ్ సరైన దిశానిర్దేశం చేయకపోవడం, ప్రణాళికలు లేకపోవడం వల్ల, కంపెనీలు చతికిలపడ్డాయి. కానీ ఈ నిందలను రైతులపై మోపేందుకు ప్రయత్నిస్తున్నాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంకల్పం, వ్యవసాయశాఖ దిశానిర్దేశం వల్లే నిరుడు సత్ఫలితాలు వచ్చాయని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది రైతులను చైతన్యపర్చడంలో ఆయిల్‌ఫెడ్, ప్రైవేటు కంపెనీలు విఫలమయ్యాయని విమర్శిస్తున్నారు.

### ఆయిల్‌ఫెడ్‌కు ఏమైంది...?

రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగులో ప్రభుత్వరంగ సంస్థ ఆయిల్‌ఫెడ్‌ది ముఖ్యపాత్ర. కీలక జిల్లాలు, మెజారిటీ విస్తీర్ణం ఈ కంపెనీ వద్దనే ఉంది. నిరుడు ఆయిల్‌పామ్ సాగులో దూసుకెళ్లిన ఆయిల్‌ఫెడ్ ఈ ఏడాది వెనకపడిపోయింది. 2022-23లో సుమారు 45వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేయగా 2023-24లో సుమారు 30వేల ఎకరాల్లో సాగు చేసింది. ఈ ఏడాది మరీ దారుణంగా 15వేల ఎకరాల్లోనే సాగు చేపట్టింది. ఈ విధంగా గతంతో పోల్చితే సాగు విస్తీర్ణం సాగానికి సగం తగ్గడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంతకుముందు జోరుగా సాగు చేసి ఇప్పుడు ఎందుకు చేయడంలేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గతంలో ఉన్నటువంటి చైర్మన్, ఎండీ సాగుపై ఎక్కువ దృష్టి పెట్టి ఉద్యోగులను పరుగులు పెట్టించే వారనే అభిప్రాయాలు ఆయిల్‌ఫెడ్‌లోనే వ్యక్తమవుతున్నాయి. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని చెబుతున్నారు.

రాగిజావ మీద పడి గురుకుల విద్యార్థికి గాయాలు › 3




# మూలధన వృద్ధి సమగ్రాభివృద్ధి

పదేండ్లలో తెలంగాణ పెట్టుబడి వ్యయం 4 లక్షల కోట్లు

ఆర్థిక ముద్ర

- ఏడు రెట్లు పెరిగిన క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్
- కరోనా కాలంలోనూ వెనుకడుగు వేయని రాష్ట్రం
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు 12వ స్థానం
- పదేండ్లలోనే 7 స్థానాలు పైకి.. ఆర్బీఐ నివేదిక వెల్లడి
- కేసీఆర్ హయాంలో లక్షల కోట్ల ఆస్తుల సృష్టి
- పూర్తయిన పెండింగ్ ప్రాజెక్టులు.. పెరిగిన కనెక్టివిటీ › 2

